


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 10 ఆగష్టు 2025 పేజీలు 8


# వివాదాల ము[మ]ల్లు



ఎంపి మల్లు రవి

- కట్టుతప్పిన క్రమశిక్షణ
- వేదికపైనే స్థానిక నేతకు అవమానం
- గ్రూపు రాజకీయాలకు ప్రోత్సాహం
- ఆదరించిన వారిపై చులకన భావం
- తెరపైకి మరోసారి స్థానికేతర నినాదం

**క్రమశిక్షణ కట్టుతప్పింది. తప్పుచేసిన వారిని సహనంతో, మందలించి, శిక్షించి దారిన పెట్టాల్సిన సంఘానికి చైర్మన్‌గా ఉండి తానే క్రమశిక్షణ తప్పి దురుసు ప్రవర్తనతో బహిరంగ సభలో ప్రజల ముందు చులకన అయ్యే పరిస్థితి ఏర్పడింది. వార్తా పత్రికలు ఛానళ్లపై సైతం ఆయన చులకనగా మాట్లాడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గ్రామ, మండలస్థాయి కార్యకర్తలు ఏపార్టీకైనా పట్టుగొమ్మలు వారు పటిష్టంగా ఉంటేనే ప్రజా ప్రతినిథులపీఠంపై తాము కూర్చున్నామన్న విచక్షణ కోల్పోయి వ్యవహరించిన సీనియర్ కాంగ్రెస్‌నేత నాగర్‌కర్నూల్ ఎంపి డా.మల్లురవి తీవ్ర విమర్శలకు గురవుతున్నారు.**

*- నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్*

మరుగున పడిన స్థానికేతర నినాదం మళ్లీ తెరపైకి వచ్చేలా ఆయన వ్యవహార శైలి మారుతుంది. ఇప్పటికిప్పుడు పదవికి గ్యారంటీ ఉన్నా భవిష్యత్‌లో ఈ నినాదం మరింత బలపడితే అన్న ప్రశ్న వేసుకుని పాత ఓటమి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవాలంటున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఒకనాడు పిలిస్తే మల్లుగా పిలువబడ్డ నాగర్‌కర్నూల్ ఎంపి డా.మల్లురవి నేడు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధి రాజకీయాల్లో ముల్లుగా మారిం డన్న భావన సర్వత్రా వ్యక్తమవుతుంది. టిపిసిసి క్రమశిక్షణా సంఘం అద్యక్షుడిగా ఇటీవల నియమించబడి నలుగురికి సుద్దులు చెప్పి గాడిలో పెట్టాల్సిన మల్లు క్రమశిక్షణ తప్పుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**ఆదరించిన నాగర్‌కర్నూల్ ..** రాజకీయ అరంగ్రేట్రం నాగర్‌కర్నూల్‌లో చేసి ఎంపిగా రెండు పర్యాయాలు, ఉపఎన్ని కల్లో జడ్చర్ల ఎంఎల్‌ఏగా ఒకపర్యాయం గెలుపొందిప అనంతరం సుదీర్ఘకాలం తర్వా త తిరిగి నాగర్‌కర్నూల్ ఎంపిగా ఇటీవల ఎన్నికల్లో గెలుపొందాడు మల్లు రవి. జడ్చర్ల ఎంఎల్‌ఏగా ఉన్నకాలంతో పాటు అక్కడి రాజకీ యాల్లో కొనసాగినంత కాలం వివాదాస్ప దుడిగా ప్రత్యేక గ్రూప్‌ను ఏర్పాటు చేసుకుని ప్రత్యా మ్నాయ రాజకీయాలు కొనసాగిస్తున్నాడన్న ఆరోప ణలు సైతం వున్నాయి. ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత కొద్దికాలంలోనే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ని పలు నియోజకవర్గాలలో విదాదస్పుదుడిగా మారాడు.

తాజాగా కొల్లాపూర్ పట్టణంలో ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క, మంత్రి జూపల్లికష్ణారావుల సమక్షంలో కాంగ్రెస్ నాయకుడు, పెద్దకొత్తపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ద ం డ ం నర్సిం హను దూషిస్తు అవమానించిన తీరు కాంగ్రెస్‌లోని కొంద రు నేతలు, మాదాసి కురువ సంఘం నేతల ఆద్వ ర్యంలో నిరసన, రాస్తారోకో కార్యక్ర మం నిర్వహించడం రాజకీయ రచ్చకు దారిరతీసింది.



పెద్దకొత్తపల్లిలో మల్లుకు వ్యతిరేకంగా రాస్తారోకో

**వివాదాలు ఇలా..** ఇక మల్లురవి వ్యవహారశైలి వివాదస్పదంగా మారిన తాజా అంశాలను ఒకసారి పరిశీలిస్తే గద్వాలలో పాలకపక్షంలో రేగిన చిచ్చు, ఆరోపణలు, చివరికి తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదంటు సంజాయిషి ఇచ్చుకునే దుస్తితి మల్లుకు ఏర్పడింది.

- గత ఎన్నికల్లో టిపిసిసి సీనియర్ ఉపాద్యక్షుడిగా ఉండి నాటి పిసిసి అద్య క్షుడు నేటిసిఎం రేవంత్‌రెడ్డికి పూర్తిస్థాయి అండదండలు

మిగతా 2లో

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా 14రికి మొత్తం 4,42,000 రూపాయలు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. తెలుగు చిన్నగోకారి 60000, శోభన్ రెడ్డికి 54,000, సల్మాన్ 54,000, పరశురాముడు 52,000, మర్లబీడు సరిత 42,000, కేశాంతమ్మ 33,000, సుందరమ్మ ఏళ్ల 24,000, పెద్ద కృష్ణ 22,000, డి.సరస్వతి 21,000, కురువ ఈదన్న 19,000, జి.ఉషారాణి 18,000, పావని 16,000, టీ. అనురాధ 14,000, గట్టు లక్ష్మన్న 13,000, రూపాయల



చెక్కులను. మాజీ జడ్పీచైర్మన్ బండారిభాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, నాయకులు అశోక్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కేశవ్ రెడ్డి,చంద్రశేఖర్, సత్యానారాయణ, కురుమన్న, వెంకట్రామిరెడ్డి, మధు, మోహన్‌రెడ్డి, నారాయణ, జగదీశ్వర్ రెడ్డి, వీరేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాఖీపౌర్ణమి పురస్కరించుకొని ప్రజలు అన్నా, చెల్లెళ్ల అనురాగానికి అక్క, తమ్ముళ్ల ఆ త్మీయతకు నిద ర్శనంగా ఈ పవిత్ర రాఖీ పౌర్ణమి వేడు కలను ఘనంగా జరుపుకున్నారు అన్నా, చెల్లెలు అక్కత మ్ముళ్లకు రాఖీలను కట్టిఆనందాన్ని పంచుకున్నారు.







## స్వాతంత్ర్యం రావడంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలకపాత్ర

- డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి
- కాంగ్రెస్ కార్యాలయంలో క్విట్ ఇండియా దినోత్సవం

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** దేశానికి స్వాతంత్ర్య సిద్ధించడంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలకపాత్ర పోషించిందని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం క్విట్ ఇండియా దినోత్సవాన్ని జరుపుకున్నారు. మధుసూదన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం కీలక దశకు చేరినప్పుడూ మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపు మేరకు యావత్ దేశంలోని ప్రజలు క్విట్ ఇండియా ఉద్యమంలో పెద్దఎత్తున పాల్గొన్నట్లు తెలిపారు. దేశాభివృద్ధిలో మొదటి ప్రధానమంత్రి జవవర్ లాల్ నెహ్రూ ఆనేక ఆర్థిక




మిగతా 2లో

## స్వాతంత్ర్యం రావడంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలకపాత్ర

(మొదటిపేజీ తరువాయి)

సంస్కరణలు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. ప్రపంచ దేశాలతో పోటీపడే స్థాయికి దేశం చేరిందంటే ఆ రోజు నెహ్రూ చేసిన గొప్ప పనులేనని అన్నారు. కానీ బిజెపి నాయకులు నెహ్రూ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, నాయకులు వినోద్ కుమార్, ఎస్పీ.వెంకటేశ్, చంద్రకుమార్ గౌడ్, అన్వర్ పాష, సీజె బెనహర్, అరవింద్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ,, సాయిబాబా, అజ్మాత్ ఆలీ, ఆవేజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో శ్రావణమాస పూజలు



**చిన్న చింతకుంట. మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం ఆలయం లో శ్రావణమాసం



పురస్కరించుకొని మూడో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సామూహిక సత్యనా రాయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగినాయి ఈ సందర్భంగా సంస్థాన దిశులు శ్రీ రామ్ భూపాల్ కుటుంబ సభ్యులతో శ్రీ కురుమూర్తి స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఈవో మదనేశ్వర్ రెడ్డి పాలకమండలి సభ్యులు భాస్కరాచార్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్నగర్ విద్యానిధికి 25వేల చెక్కు అందజేత



**పాలమూరు మేజర్ న్యూస్:** సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్నగర్ విద్యానిధికి గాను ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డికి 25వేల రూపాయల చెక్కును అందజేశారు. మహబూబ్ నగర్ ను విద్యలో విద్యలో మొదటి స్థానంలో నిలిపేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని, విద్యా నిధికి చెక్కు అందజేసిన రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## పిడుగుపాటుకు పశువులు మృతి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షానికి శనివారం పిడుగుపాటుకు రెండు ఎద్దులు మృత్యువాత పడ్డాయి. మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామానికి చెందిన వెంకటప్ప, బాలప్ప అను రైతుల వ్యవసాయ పొలంలో ఉన్న రెండు ఎద్దులు రాత్రి కురిసిన వర్షానికి పిడుగు పడటంతో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. ఉదయం పొలం దగ్గర వచ్చి చూసేసరికి మృతి చెంది ఉన్న పశువులను చూసిన రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. సుమారు ఒక్కో ఎద్దు విలువ 60 నుంచి 80 వరకు ఉంటుందని బాధితులకు తెలిపారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## వివాదాల ము(మ)ల్లు

(మొదటిపేజీ తరువాయి)

అందించి కుడి, ఎడమలు తానై వ్యూహించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు, జూనియర్లు అన్న విభజన రేఖ వివాదం రేగినపుడు ముఖ్యమంత్రి రేసులో భట్టి విక్రమార్క ,తదితరులు సైతం ముందు వరుసలో రేవంత్‌రెడ్డితో పోటీపడుతున్న సమయంలో పార్టీలో సీనియర్ నేతగా మల్లు రేవంత్‌పక్షాన నిలిచారు. దీంతో ప్రాదాన్యతల విషయంలోఆయనకు పార్టీలో ప్రభుత్వంలో ఎంతో ప్రాముఖ్యత స్దానం లభించింది. పార్లమెంట్‌తో పాటు ఇతర సంఘంలోసైతం మల్లుకు ఎనలేని ప్రాదాన్యత లభించింది. ఇటీవలే టిపిసిసి క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా నియమించబడ్డాడు.



వేదికపై కాగితంతో ముఖంపై కొడుతున్న మల్లు

- క్రమశిక్షణా సంఘం చైర్మన్‌గా నియామకం తర్వాత తొలిసారి ఢీల్లీ నుండి హైద్రాబాద్ వచ్చిన మల్లురవికి అనుచరులు, పార్టీ కార్యకర్తలు ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఇది వివాదస్పదంగా మారింది. పార్టీ కేంద్ర పరిశీలకురాలిగా వచ్చిన మీనాక్షి నటరాజన్‌ను కలిసేందుకు వెళ్లిన మల్లురవిని ఇంత హంగామా అవసరమా అంటూ ఆమె మల్లును మందలించినట్లు వార్తలు వచ్చాయి.
- ఇక నాగర్‌కర్నూల్ జిల్లాకు వస్తే క్రమశిక్షణ సంఘం కమిటీ సభ్యుడిగా అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన ఓ సీనియర్‌నేతకు మల్లు అవకాశం ఇప్పించడం వివాదస్పదంగా మారింది. సదరు కమిటి సభ్యుడు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసి ఎంపి ఎన్నికల్లో మాత్రం మల్లుకు మద్దతుగా పనిచేసినట్లు తెల్సింది. ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తికి కమిటి సభ్యుడిగా ఎలా అవకాశం ఇస్తారన్న విషయంలో ఫిర్యాదు అదిష్టానం దాకా వెళ్లినట్లు ప్రచారం జరిగింది. ఇది గ్రూపు రాజకీయాలకు దారితీయదా అన్న ప్రశ్న తలెత్తింది.
- ఇదే పరిస్థితి నాగర్‌కర్నూల్‌లో ఎదురయింది. అసెంబ్లీ ఎన్నికల్లో తిమ్మాజిపేట మండలంలో బిఆర్‌ఎస్‌కు బహిరంగంగా ప్రచారం చేసిన వ్యక్తికి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ కండువా కప్పించేందుకు చేసిన ప్రయత్నం కూడా బెడిసికొట్టడం బహిరంగ రహస్యం. తాను సీనియర్ పిసిసి ఉపాధ్యక్షుడిగా, ఎంపి అభ్యర్థిగా చెబుతున్నానంటూ ప్రదర్శించిన అధికార దర్పాన్ని కూడా స్దానిక నేతలు లెక్కచేయకపోవడం నాడు చర్చనీయాంశంగా మారింది.

***మారని తీరు..*** నాగర్‌కర్నూల్ జిల్లాలో జిల్లాస్దాయి అదికారుల నుండి ఇతర అధికారుల నియామకంలో సైతం మల్లు వేలుపెట్టడం ఇక్కడి నేతలకు నచ్చ నట్లు తెల్సింది. తమతమ నియోకవర్గాలలో గ్రూపులను ప్రోత్సహించ డం, పాలనా పరంగా వేలు పెట్టడం తగదని తెగేసి చెప్పినట్లుగా పార్టీవర్గాల టాక్.

- ఇదిలా వుండగా ఓ జిల్లా అధికారి హాడావుడే తప్పా ఫైల్స్ క్లియర్ చేయడం లేదని ఒకేవిషయంలో పలుసార్లు ప్రజలు కాల్లరిగేలా కార్యాలయం చుట్టు తిరుగుతంఉడటం ప్రజాప్రతినిధుల వద్ద సమస్యలు మొరపెట్టుకోవడంతో ఆ ఉన్నతాదికారిని ఇక్కడి నుండి పంపించాలంటూ నేతలు సిఎం వద్ద ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఆ అధికారి పనితీరు బాగుంది అని మీ ఎంపీగారే చెప్పారుగా అంటూ తన వద్దకువచ్చిన నేతలకు సిఎం చెప్పినట్లు పార్టీ వర్గాలలో టాక్.

**వేదికపైనే స్థానిక నేతకు అమానం..** ఇక తాజాగా దండునర్సింహా వ్యవహారం మల్లు రవి విషయంలో కాంగ్రెస్‌లో పరిస్థితిని ముదిరి పాకాన పడేలా చేసింది. కొల్లాపూర్ నియోజక వర్గ కేంద్రంలో ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్న సభలో కాంగ్రెస్‌పార్టీలో సీనియర్ పెద్దకొత్తపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ దండు నర్సింహ్మా ఆలస్యం అయింది. ప్రసంగాన్ని ముగించాల్సిందిగా వేదిక ముందు ఉన్న ప్రజల అభిప్రాయాన్ని ఓ చీటిపై రాసి మల్లు రవికి ఇచ్చారు. దీంతో ఆయన ఆగ్రహం కట్టలు తెంచుకుని తెచ్చిన చీటిని నర్సింహ్మ ముఖం పై విసిరి కొట్టడమేగాక ఆయనను వేదికపైకి ఎందుకు రానిచ్చారంటూ మంత్రి జూపల్లిని ప్రశ్నించారు. నర్సింహ్మను కించపరిచేలా తన ప్రసంగం కొనసాగించడం అక్కడికి వచ్చిన ప్రజలకు సైతం మింగుడు పడకుండా పోయింది.

***మల్లుకు వ్యతిరేకంగా ఆందోళనలు...*** స్థానిక ప్రజా ప్రతినిధి దండు నర్సింహ్మను అవమానిస్తూ కించపరుస్తూ ఎంపి మల్లు రవి వ్యవహరించ డంతో కాంగ్రెస్ కార్యకర్తలతోపాటు మాదాసి కురువ సంఘం నేతలు మండి పడ్డారు. కొల్లాపూర్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించి మల్లు రవి క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. దీంతోపాటు పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. మల్లు గోబ్యాక్ అంటూ ,స్థానికేతరుడి పెత్తనం ఏంటంటూ నినాదాలు ఇచ్చారు మల్లు రవి చర్యలను ఎండగడుతూ పలువురు ప్రసంగాలు కొనసాగించారు.

### తెరపైకి మరోసారి స్థానికేతర నినాదం

గతపార్లమెంటు ఎన్నికల సందర్బంగా నాగర్‌కర్నూల్ పార్లమెంటుపరిధిలోని అలంపూర్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కాంగ్రెస్ టిక్కెట్టు కోసం తీవ్రంగా ప్రయత్నించారు. అప్పుడు స్థానిక స్థానికుతరనినాదం తెరపైకి వచ్చింది. అయితే అధిస్టానం నిర్ణయాన్ని సిరసావహిస్తూ కార్యకర్తలు పార్టీ అభ్యర్థి మల్లురవిని భారీ మెజారిటీతో గెలుపొందించారు. మూడుసార్లు తనను ఆదరించిన నియోజక వర్గ ప్రజలు కార్యకర్తలు నాయకులపై సానుకూలంగా వ్యవహరించాల్సిన మల్లు రవి ఇలా గ్రూపులు కడుతుం డటం, తన ఓటర్లనే చులకన చేసి దుర్భాషలాడటం పట్ల స్థానికేతర పెత్తనం అన్న పదానికి ఊతంలా మారిందన్న భావన సర్వత్రా వ్యక్త మవుతున్నది.

# ఘనంగా పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం

## - నూలు పౌర్ణమి వేడుకలు



**పాలమూరు మేజర్ న్యూస్:** సమాజంలో విద్యాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని దీని అభివృద్ధి ఫలాలు నేటి పద్మశాలి చిరంజీవులు అందుకోవాలని జిల్లా జైలు సూపరింటెండెంట్ వేంకటేశ్ అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన నూలు పౌర్ణమి, టీపోపా ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసారు. తెలంగాణ పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టీపోపా) జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్, ఎప్ సెట్, నీట్ లలో ప్రతిభ కనబరచిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి విద్యార్థులు విద్యారంగంలో అత్యంత ప్రతిభ కనబరుస్తుండడమే కాకుండా అన్ని రంగాల్లో పోటీపడాలన్నారు. టీపోపా ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో అత్యున్నత మార్కులు సాధించిన వారికి పద్మశాలి ప్రతిభా పురస్కారాలను అందజేయడం గొప్ప విషయమన్నారు. అంతకుముందు జైలు సూపరింటెండెంట్ శివమా ర్కండేయస్వామికి పూజలు చేశారు. సభకు అధ్యక్షత వహిం చిన టీపోపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన పద్మశాలి విద్యార్థులకు ప్రతి సంవత్సరం పద్మశాలి ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు అప్పం అనంతరాములు, జిల్లా కార్యదర్శులు సూర ప్రతాప్, దాసు వేంకటేశ్, సంఘం నాయకులు కొంగరి సత్యనారాయణ, కడదాసు సత్యనారాయణ, పల్లాటి బుచ్చన్న, పల్లాటి తారకం, 1 వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల వేంకటేశ్, టీపోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బోగం నాగరాజు, కార్యదర్శి దాసు పద్మనాభుడు, జిల్లా పద్మశాలి మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి బోగం రేణుక, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పల్లాటి బాలరాజు, ప్రధాన కార్యదర్శులు కోడి రాజశేఖర్, కడదాసు సత్యనారాయణ, జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంగరి వేంకటేశ్, పట్టణ యువజన సంఘం అధ్యక్షులు నీలి కిశోర్, కోడి సుకుమార్ పాల్గొన్నారు.

# మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**పాలమూరు మేజర్ న్యూస్:** సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం దగ్గర అన్నదానం చేశారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్ పాల్గొని అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబును ప్రత్యేకంగా అభినందించారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అన్నదాన సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అసోసియేషన్ ప్రతినిధులను కొనియాడారు.

## మూసాపేటలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు



**మూసాపేట మేజర్‌న్యూస్:** మండలకేంద్రమైన మూసాపేట లోని భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారము భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో భక్త మార్కండేయ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. భక్త మార్కండేయ స్వామి విగ్రహానికి ఉదయం నుండి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నైవేద్యం సమర్పించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు. అనంతరం గ్రామంలో పల్లకి సేవ నిర్వహించారు. భక్త మార్కండేయ జయంతి సందర్భంగా గడ్డం మహేందర్ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు వెంకట్ రాములు జనార్ధన్, మచ్చుందర్ నాథ్, కొంగరి శ్రీనివాసులు, నామాల సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలి
### - మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్


**మూసాపేట మేజర్ న్యూస్:** రైతు బీమా పథకం కింద దరఖాస్తులు చేసుకొని రైతన్నలు దరఖాస్తులు చేసుకోవాలని మూసాపేట మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 5-6- 2025 నాటికి భూభారతిలో భూమి ఉన్న రైతులందరూ దరఖాస్తులు చేసుకోవాలని అట్టి దరఖాస్తులను మూసాపేట రైతు వేదికలో ఈనెల 13నాటికి అందించాలని ఆయన కోరారు పట్టా పాసు బుక్కు కలిగిన రైతే రైతు వేదికకు చేరుకొని స్వయంగా దరఖాస్తు అందించాలని దరఖాస్తు ఫారంలో పూర్తి వివరాలతో పాటు రైతు ఆధార్ కార్డు ,పట్టా పాస్ బుక్, నామిని ఆధార్ జిరాక్సును జతపరచి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**కోడేరు, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని 108 అంబులెన్స్‌ను నాగర్ కర్నూలు జిల్లా మేనేజర్ బి.శ్రీను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరు మందులు మరియు రికార్డులను పరిశీలించడం జరిగింది. ఏదైనా పరికరాలు పని చేయకపోతే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అంబులెన్స్‌లో ఉండేటట్లు సరిచూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కేసు వచ్చిన తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆయన పేర్కొన్నారు. అంబులెన్స్ సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది ప్రకాష్, రమణ పాల్గొన్నారు.

## భారీగా వర్షం చెరువులు కుంటలు అలుగు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో శుక్రవారం రోజు రాత్రి వర్షం కురువడంతో చెరువులు కుంటల నిండి అలుగులు పారుతున్నాయి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి శనివారం ఉదయం గోపాల్పేట నుండి చెన్నూరుకు వెళ్లే దారిలో వాగు ఉధృతికి కల్వర్టు పై నుండి నీరు వెళ్లడంతో రాకపోగాలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఆ దారి నుండి వెళ్లే పొలాల రైతులకు వాగు దాటనియ్యకుండా ఉండిపోయింది పెద్ద చెరువు మొగుళ్ల చెరువు అమ్మ చెరువు నిండి అలుగులు వెళ్లాయి అంతేకాక మండల కేంద్రంలోని అయోధ్య నగర్ కాలనీ లో నీరు చేరి రోడ్ల నిండా నీరు ఉండడంతో ఇంట్లో నుండి బయటకు రావడానికి వీలు లేకుండా ఇబ్బందులు పడ్డారు.

# ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శనీయం
## - గిరిజన బాలికల మినీ గురుకులం ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి






**లింగాల మేజర్ న్యూస్:** ప్రాచీన చరిత్రకు, సంస్కృతికి సాంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసీల సొంతమని వారి జీవన విధానం ప్రపంచానికి ఆదర్శనీయమని గిరిజన బాలికల మినీ గురుకులం ప్రధానోపాధ్యా యురాలు భాగ్యలక్ష్మి అన్నారు. లింగాలలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల మిని గురుకులంలో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్మషం లేని మానవీయ సంబంధాలకు ఆదివాసి గిరిజనులు ప్రతి కలని వారు అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమై జీవిస్తూ సంస్కృతిసాంప్రదాయాలను కాపాడుకుంటూ అవసరమైనప్పుడు హక్కుల కోసం కల్మేత్తుతున్న ఆదివాసుల జీవన విధానం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. వెనుకబాటు తనానికి చదువుకోకపోవడమే కారణమని విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమన్నారు. ఆదివాసి గిరిజనుల పిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలు గురుకులాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకొని అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన నృత్యాలు వేషధారణ వారి జీవన విధానం అనుకరణ అందరిని ఆకట్టుకుంది.

# హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు





**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలో 12వ వార్డు వేద నగర్ లో నివాసం ఉంటున్న డి పావని మరి వారి కుటుంబ సభ్యుల ఇల్లు రాత్రి వర్షానికి కులడం జరిగింది ఇందులో పావనికి మరియు వారి కూతురికి తీవ్రంగా దెబ్బలు తగిలి ప్రాణాపాయం తప్పి బయటపడ్డారు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో పాలమూరు ఎంపీ డీకే అరుణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు వారి బృందం వెళ్లి పరామర్శించడం జరిగింది గతంలో వీళ్ళకు డిప్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రావడం జరిగింది అయితే దానికి సంబంధించి ఇంతవరకు ఇల్లు రాకపోవడంతో చాలా ఇబ్బంది పడుతు బాడుగ ఇంట్లో నివసిస్తున్నారు కావున వెంటనే అధికారులు మరియు కలెక్టర్ వెంటనే స్పందించి వీరికి ఇల్లు మంజూరు చేయవలసిందిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు అక్కల రమాసాయి బాబా జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎగ్బోటి పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ యువమోర్చా నాయకులు శ్యామసుందర్ పాండు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలిగా భీమ ప్రసన్న లక్ష్మీ



**కొత్తకోట రూరల్ మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పెబ్బేరు మండలకేంద్రంలో లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు జిల్లా అధ్యక్షులు ఇటుకూరి బుచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలిగా కొత్తకోట పట్టణానికి చెందిన శ్రీమతి భీమ ప్రసన్నలక్ష్మి బంగారయ్యని ప్రధాన కార్యదర్శిగా కొండూరు మంజుల ని ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ భీమ ప్రభాకర్ మరియు కొత్తకోట పట్టణ సంఘం అధ్యక్షులు శ్రీ భీమ చంద్రకాంత్ సూచన మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. వీరి యొక్క పదవీ కాలం రెండేళ్లు అనగా 2025 నుండి 2027 వరకు ఉంటుందని తెలిపారు. వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా భీమ బాలకృష్ణ ని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భీమ ప్రసన్న లక్ష్మీ జిల్లా ప్రముఖులు మారం బాలీశ్వరయ్య, పూరి బాలరాజు, ఈనాడు రమేష్, సంబు జయప్రకాష్, శ్రీనివాసులు, నాగరాజు, విజయ్, చవ్వ శ్రీనివాసులు, వెంకటరమణ, భీమ విజయలక్ష్మీ, భీమ రాధిక, జయలక్ష్మీ, భారతి, శాంత, నాగజ్యోతి, శ్యామల, విజయమ్మ, స్వర్ణలత తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శనివారం పౌర్ణమి సందర్భంగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పత్తికొండ వాస్తవ్యులు సందీప్ దంపతులు దామ శంకరయ్య దంపతులు గజేందర్ రెడ్డి తాటికుంట చెన్నిపాడు జనార్దన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని అర్చకులు మధుసూదనాచారి తదితరులు నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్వామివారి రథోత్సవాన్ని దాత దామ శంకరయ్య దంపతులు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని దామ శంకరయ్య దంపతుల ఆధ్వర్యంలో దామ మురళి పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పట్వారి అరవిందరావు దామ శంకరయ్య కుటుంబాన్ని శేష వస్త్రంతో సన్మానించారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
10 ఆగష్టు 2025

# ఘనంగా రక్షాబంధన్














**లింగాల, మేజర్ న్యూస్:** అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ప్రేమానురాగానికి ఆప్యాయతకు ప్రతీకైె రక్షాబంధన్ శనివారం మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. సుదూర ప్రాంతాలకు వలసలకు వెళ్లినవారు సోదరులకు రాఖీ కట్టడానికి స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో లింగాలలోని కేజీబీవీ లో బాలికలు జరుపుకున్నారు.రాఖీ పండగ విశిష్టతను ధర్మ రక్షణ సమితి అంశ కాలిక్ కార్యకర్త బొజ్య నాయక్ వివరించారు. అదేవిధంగా గిరిజన బాలికల మినీ గురుకులంలో రాఖీ పండుగ ఔన్నత్యాన్ని చాటుతూ పరస్పరం రాఖీలు కట్టుకొని ఆనందంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మినీగురుకులం ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**మూసాపేట మేజర్ న్యూస్:** రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని మండల ప్రజలు అన్నా ,చెల్లెళ్ల అనురాగానికి అక్క ,తమ్ముళ్ల ఆత్మీయతకు నిదర్శనంగా ఈ పవిత్ర రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అన్నా ,చెల్లెలు అక్క ,తమ్ముళ్లకు రాఖీలను కట్టి ఆనందాన్ని పంచుకున్నారు .రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామాల్లోకి ఆడపడుచులు రావడంతో పల్లెలు కళకళలాడాయి .రక్షా బంధనము అంటే రెండు గొప్ప బంధాల వారధిగా చెప్పబడే రక్షాబంధనకు ఎంతో గొప్ప విశిష్టత ఉండడంతో ఆడపడుచులు ఎక్కడ ఉన్న గ్రామాల్లోకి వచ్చి తోడబుట్టిన అన్న, తమ్ముళ్లకు రాఖీలను కట్టి స్వీట్లు తినిపించి కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపడం హిందూ సంప్రదాయం కావడంతో అన్నా ,చెల్లెలు, అక్క ,తమ్ముళ్లు ఉన్న కుటుంబాలు ఆనంద పరవశంలో మునిగితేలారు.

**బాలానగర్ మేజర్ న్యూస్ :** అన్న తమ్ముళ్ల క్షేమాన్ని కోరుకుంటూ రాఖి కట్టిన అక్క చెల్లెలిని అపురూపంగా చూకుంటూ నూరేళ్లు వర్ధిల్లమ్మ అంటూ దీవించారు సోదరులు రాఖీ పండుగను పురస్కరించుకొని గ్రామాలు పట్టణలో సోదరి సోదరుల అనురాగ అనుబంధానికి ఆప్యాయతకు రాఖి పౌర్ణమి పర్వదినాన్ని చాలా సంతోషాలతో జరుపుకున్నారు రాఖీపండుగ సోదరి సోదరుల మధ్య అనుబందానికి ప్రతీకనీ సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖి కట్టి వారికి అంత మంచి జరగాలని భగవంతునికి కోరుకుంటూ బాలానగర్ మండలం లో ఆడపడుచులు రాఖి పండుగను ఘనంగా నిర్వహించారు.

**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** పురాణాలనుంచి వస్తున్న ఆచారం రాకీతో బలపడుతున్న అనుబంధాలు ఆడపడుచులు తన మెట్టినింటి నుండి పుట్టింటికి వచ్చి సోదరుల ముంచేతికి రక్షా కడతారు. అన్నా చెల్లెల అనురాగానికి ప్రత్యేకగా కాకుండా సమాజంలో మానవ బంధాలను పెంచడంలోనూ రాఖీ పండుగ దోహదపడుతుందని చెప్పవచ్చు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే రక్షాబంధన్ వేడుకలను మహమ్మదాబాద్ మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏడాది మాదిరిగా రాఖీ పండుగ ఈ ఏడాది కూడా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ఆప్యాయత అనురాగాలకు ప్రతీకగా నిలిచింది. రాఖీ పండుగ సందర్భంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో నీ రాఖీ దుకాణాలు జనాలతో కిటకిటలాడాయి.

**గోపాలపేట మేజర్న్యూస్:** గోపాలపేట మండలంలో రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు అన్న క్షేమాన్ని కోరుతూ చెల్లెలు చెల్లికి ఏ కష్టం వచ్చినా అండగా ఉండి భరోసా ఇవ్వాలని అన్న తపన పడే ఆరాటమే ఈ రాఖీ పౌర్ణానికి చిహ్నాం అందుకుగాను చెల్లెలు అన్నకు రాఖీ కట్టి అన్నతో దీవెనలు తీసుకోవడం అక్క లు తమ్ముడికి రాఖీ కట్టి తమ్ముడిని ఆశీర్వదించడం ఈ పండుగ ఉద్దేశం దీంతో ఆయా గ్రామాల నుంచి వచ్చి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి మరియు మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ కు మాజీ సర్పంచ్ సోదరీ రాఖీ కట్టారు. రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అన్నారు. ఈ మంచి అనుబంధాన్ని, ఆప్యాయతల పర్వదినం ప్రతి ఒక్కరిలో ఆనందం నింపాలన్నారు. ఈ పండుగను అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు ప్రతిరూపం రక్షాబంధన్ పండుగ అని తెలిపారు.

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రాఖీ పౌర్ణమి సందర్భంగా బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఊట్కూర్ మేజర్న్యూస్:** రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలో శనివారం అన్నాచెల్లెళ్ళు సాంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకున్నారు. ఉదయం నుంచే సోదరీమణులు పూజా ఏర్పాట్లు చేసి, సోదరుల చేతికి రాఖీలు కట్టి ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్ధనలు చేశారు. అనంతరం తిలకం పెట్టి, మిఠాయిలు తినిపించారు. సోదరులు కూడా చెల్లెళ్ళకు ప్రేమ పూర్వక బహుమతులు, నగదు అందజేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంలో నవ్వులు, సరదా సంభాషణలు, ఆటపాటలతో ఇంటి వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది. “రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ళ బంధానికి ప్రతీక. ఈ పండుగ ద్వారా కుటుంబ సౌహార్దం, పరస్పర మద్దతు మరింత బలపడుతుంది”

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాలలో రాఖీ పౌర్ణమి పండుగ వేడుకలు కన్నుల పండుగగా అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు జరుపుకోవడం జరిగింది. అన్న చెల్లెలకి అక్క తమ్ముళ్లకి ప్రత్యేక పండుగ.వారి సోదరులు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని కట్టేదే ఈ రాఖి. అదేవిధంగా సోదరికి కష్టసుఖాలలో తోడుంటానని ధైర్యాన్ని ఇవ్వడానికి ప్రత్యేక రాఖీ పౌర్ణమి జరుపుకోవడం జరుగుతుంది. ఎంతో దూరంలో ఉన్న తన సోదరునికి రాఖీ కట్టాలని అక్క చెల్లెలు తన పుట్టింటికి వచ్చి రాఖీ కట్టి వారి ఆశీర్వాదాన్ని తీసుకోవడం జరుగుతుంది.

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి , అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీక ఈ “రక్షా బంధన్”రక్షా బంధన్ వేడుకను ఘనంగా జరుపుకున్నారు రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా అన్న%డ%తమ్ముడు క్షేమాన్ని కోరుతూ అక్క %డ% చెల్లెలు అక్క,చెల్లికి ఏ కష్టం వచ్చినా అండగా ఉండి భరోసా ఇవ్వాలని అన్న,తమ్ముడు తపన పడే ఆరాటమే ఈ రాఖీ పౌర్ణానికి చిహ్నాం అందుకుగాను అక్క చెల్లెలు అన్న, తమ్ముడు కు రాఖీ కట్టి అన్నతో దీవెనలు తీసుకోవడం అక్క లు తమ్ముడికి రాఖీ కట్టి తమ్ముడిని ఆశీర్వదించడం ఈ పండుగ ఉద్దేశం దీంతో ఆయా గ్రామాల నుంచి వచ్చి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో‌శ్రావణ రాఖీ పౌర్ణమి శనివారం రోజు సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ మాట్లాడుతూ సూక్ష్మ మార్గంలో మోక్షం పొందుటకు శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని పూజించడం ఎంతో పుణ్యఫలితం అని అన్నారు. భక్తులు శక్తి కొలది భక్తిశ్రద్ధలతో స్వామివారిని స్మరించడం పూజించడం తద్వారా పుణ్యఫలం దక్కుతుందని అన్నారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనం అందజేశారు. రామాలయం అన్నప్రసాద కమిటీ వారిచే భోజన వసతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు అర్థం రవీందర్, మల్లేష్, గొల్ల రాములు, నారాయణ,కిషోర్ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు బీమా నమోదుకు రైతులు స్వయంగా హాజరై దరఖాస్తు చేసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల మండలంలో కొత్త పట్టాదారు పాస్‌బుక్ కలిగిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ తెలియజేశారు. 05-06-2025 నాటికి భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన డాక్యుమెంట్స్ కలిగిన పాత,కొత్త అర్హులైన రైతుల బీమా పునరుద్ధరణ,నమోదు జరుగుతుంది. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు మాత్రమే కలిగిన రైతులు మాత్రమే అర్హులు అని ఈ క్రింది అవసరమైన పత్రాలు రైతు ఆధార్ కార్డు,భూమి పట్టా పాస్‌బుక్, నామినీ ఆధార్ కార్డు ఒరిజినల్ జిరాక్స్ మరియు రైతు బీమా నమోదు ఫారం మీద రైతు స్వయంగా హాజరై సంతకం చేయాలి. వాట్సప్ లేదా ఇతర వ్యక్తుల ద్వారా డాక్యుమెంట్లు తీసుకోబడదని పేర్కొన్నారు. రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే, భూమి కలిగి ఇంకా బీమా నమోదు చేయని రైతుల వివరాలు స్థానిక వ్యవసాయ విస్తరణ ఏఈఓ లను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా జల్దిబిందె



**మాగనూర్ మేజర్‌న్యూస్:** శ్రావణమాసం పురస్కరించుకొని మూడవ శనివారం సందర్భంగా మండలకేంద్రంలో వెలసిన శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరిగేంపుతో కృష్ణ నది తీసుకువెళ్ళి స్వామి వారికి పవిత్రమైన కృష్ణజలాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వైభవంగా జల్ది బిందె కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి ఉత్సవాలు



**మద్దూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న పద్మశాలీల ఆరాధ్య దైవమైన శ్రీ మార్కండేయ స్వామి ఉత్సవాలు శనివారం రోజు ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా రాఖీ పౌర్ణమి రోజు నిర్వహించే శ్రీ మార్కండేయ స్వామి ఉత్సవాలు, స్వామివారికి అభిషేకం, గాయత్రీ ధారణ, మరియు పురవీధుల గుండా స్వామివారి పల్లకి సేవ పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్య నిర్వాహణాధికారి మరియు సభ్యులు, కుల బంధువులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు









**చిన్న చింతకుంట మేజర్ న్యూస్:** అన్న చెల్లెల అనుబంధానికి ప్రత్యేకంగా నిలిచే రాఖీ పండుగ వేడుకలను మండల కేంద్రం తోపాటు మండలం లోని ఆయా గ్రామాలలో శనివారం ఘనంగా జరుపుకున్నారు అన్నా ,చెల్లెలు అక్క ,తమ్ముళ్లకు రాఖీలను కట్టి ఆనందాన్ని పంచుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామాల్లోకి ఆడపడుచులు రావడంతో పల్లెలు కళకళలాడాయి .రక్షా బంధనము అంటే రెండు గొప్ప బంధాల వారధిగా చెప్పబడే రక్షాబంధనకు ఎంతో గొప్ప విశిష్టత ఉండడంతో ఆడపడుచులు ఎక్కడ ఉన్న గ్రామాల్లోకి వచ్చి తోడబుట్టిన అన్న, తమ్ముళ్లకు రాఖీలను కట్టి స్వీట్లు తినిపించి కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపడం హిందూ సంప్రదాయం కావడంతో అన్నా ,చెల్లెలు, అక్క ,తమ్ముళ్లు ఉన్న కుటుంబాలు రాఖీలు కట్టి పండగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** అనురాగం,అనుబంధం,ఆత్మవిశ్వాసం,అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం'రాఖీ'పండుగ శ్రావణ మాసంలో జరుపుకుంటారు.శనివారం మండల పరిధిలోని పలు గ్రామాలలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.సోదర,సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుంది.రాఖీ అంటే రక్షణ అని అర్థం. అక్క,చెల్లెల్లు తమ అన్న,తమ్ముళ్లకు రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా సోదరీమణులకు,రక్షణగా ఉండాలని ఆకాంక్షిస్తారు.

**గోపాల్పేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టారు బాలచందర్ కొంకి రమేష్ గంధం నాగరాజు వెంకటేష్ లక్ష్మణ్ కురుమయ్య శీను రామకృష్ణ కగ్రెల కుర్మయ్య అనిల్ బాబు వెంకటయ్య మహిళలు ఉన్నారు.

**మదనాపురం మేజర్ న్యూస్:** అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి , అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీకఈ రక్షా బంధన్ రక్షా బంధన్ వేడుకను ఘనంగా జరుపుకున్నారు రాఖీ పౌర్ణమి పండుగ అన్న క్షేమాన్ని కోరుతూ చెల్లెలు చెల్లికి ఏ కష్టం వచ్చినా అండగా ఉండి భరోసా ఇవ్వాలని అన్న తపన పడే ఆరాటమే ఈ రాఖీ పౌర్ణానికి చిహ్నం అందుకుగాను చెల్లెలు అన్నకు రాఖీ కట్టి అన్నతో దీవెనలు తీసుకోవడం అక్క లు తమ్ముడికి రాఖీ కట్టి తమ్ముడిని ఆశీర్వదించడం ఈ పండుగ ఉద్దేశం దీంతో ఆయా గ్రామాల నుంచి వచ్చి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రేజింగ్ కళశ యాత్ర విజయవంతం చేయండి



**కోస్గి మేజర్ న్యూస్:** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన రేజింగ్ కలశయాత్రను విజయవంతం చేయాలని యాదవ సంఘం కొడంగల్ తాలూకా అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్, బల్ల యాదగిరి పటేల్ కోరారు, శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడు తు ఆదివారం నాడు నారాయణపేట జిల్లా సరిహద్దులో గల ఎక్లాస్ పూర్ గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నారాయణపేట జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు బాలప్ప ఆధ్వర్యంలో యాత్ర కొనసాగుతుందని అన్నారు. నారాయణపేట పట్టణంలో జరిగే సమావేశంలో అఖిల భారత యాదవ మాహ సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్ర యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య యాదవ్ పలువురు ప్రముఖులు ఈ సమావేశానికి వస్తున్నారని అన్నారు. గతంలో భారతదేశ సైన్యంలో యాదవ రెజ్లింగ్ బెటాలియన్ ఉండేదని దానిని ప్రభుత్వం తొలగించడం సమంజసం కాదని, దేశ రక్షణ కొరకు వేలాదిమంది యాదవ యుద్ధవీరులు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. భారత ప్రభుత్వం రేజింగ్ బెటాలియన్ ను పునరుద్దించడానికి కృషి చేయాలని కోరారు. ఆదివారం నాడు జరిగే సమావేశానికి నారాయణపేట జిల్లా వ్యాప్తంగా యాదవులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నే నరేష్ యాదవ్, రాము యాదవ్, ఫణింద్ర యాదవ్, రఘూవేంద్ర యాదవ్, వెంగన్న యాదవ్, కరుణాకర్ యాదవ్, ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి వర్షానికే జలమయమైన ఐజ సర్కార్ దవాఖాన

### - అసహనం వ్యక్తం చేసిన స్థానిక బిజెపి నాయకులు





**ఐజ మేజర్ న్యూస్ :** శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ఐజ ప్రాథమిక ఆస్పత్రి ఆవరణ పూర్తిగా వర్షపు నీటితో నిండిపోయింది రోగులు రోగుల సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో స్థానిక నాయకులు స్పందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నీరు నిల్వ ఉండడం వల్ల రోగులు, గర్భిణీలు, వృద్ధులు ఆసుపత్రికి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నది. 30 పడకల హాస్పిటల్ 36 మాసాలు నుండి ముందుకు సాగడం లేదు, పలు పర్యాయాలు ధర్నా, దీక్షలు, కలెక్టర్ మరియు జిల్లా వైద్యాధికారికి తెలిపిన ఫలితం లేకుండా పోయింది అన్నారు. నిల్వ నీటితో దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయి. మలినజల మిశ్రమం వల్ల టైఫాయిడ్, డయేరియా వంటి నీటివలన వచ్చే వ్యాధులు పెరుగుతాయి. నీటితో ముంచిన ప్రాంగణం చూసి రోగులు భద్రతా విషయంలో ఆందోళన చెందుతారు. మురుగు నీటిలో బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ పెరుగుదల వల్ల ఆసుపత్రి పరిసరాలే వ్యాధి కేంద్రాలుగా మారే ప్రమాదం ఉన్నది. వైద్యులు, నర్సులు, పారిశుద్ధ్య సిబ్బంది పనిలో అంతరాయం, ఆసుపత్రిలోకి రాకపోవడం లేదా ఆలస్యమవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. సీ.సీ రోడ్లు లేని కారణంగా వర్షపు నీరు నిల్వ అవుతుంది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, నిర్లక్ష్యంతో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచకపోవడం, దీర్ఘకాలిక ప్రణాళిక లేకపోవడం. నిర్లక్ష్యంతో ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం, అరకొర నిధులతో సరైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయటంలో నిర్లక్ష్యం వహించటం. రోజురోజుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలపై నమ్మకాన్ని తగ్గిస్తుంది. ప్రజలు నిరసనలు, ఆందోళనలు చేపట్టే పరిస్థితి రావడం దురదృష్టకరం. పంచాయతీ, ఆసుపత్రి సిబ్బంది కలసి పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. భారీ వర్షం పడినప్పుడు వర్షపు నీరు వెంటనే బయటకు వెన్నెల చర్యలు తీసుకోవడం, రోగులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదన్న, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల వీరయ్య చారి %డ% లక్ష్మాచారి, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నాయకులు నరసింహులు, రఘు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు...







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):** రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు ఆయన సోదరీమణులు రాఖీ కట్టారు. శనివారం ఉదయం బంజారా హిల్స్ మంత్రుల నివాసంలోని స్పీకర్ ప్రసాద్ అధికార నివాసానికి ఆయన అక్కలు ఉదయరాణి, శోభ, రేణుక మరియు చెల్లెలు వీణారాణి, ప్రియదర్శినిలు విచ్చేసి తమ సోదరుడు ప్రసాద్‌కు రాఖీలు కట్టి మిఠాయి తినిపించారు. ఈసందర్భంగా తన సోదరీమణులకు సభాపతి ప్రసాద్ కుమార్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అక్కా–తమ్ముడు, అన్నా–చెల్లెలు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని ఆయన పేర్కొన్నారు. అనుబంధాలకు ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా ఆడబిడ్డలు అందరికీ స్పీకర్ ప్రసాద్ కుమార్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తరాస్‌పల్లిలో బెల్టు షాపులు బంద్

- తీర్మాణం చేసిన గ్రామస్థులు

**కొందుర్గు, మేజర్ న్యూస్(ఆగస్టు09):** మద్యానికి బానిసలై, రోగులుగా మారి, అర్ధాంతరంగా తనువులు చాలిస్తున్న వారిని చూసిన ఆ గ్రామ యువత స్పందించింది. దీనకి మూల కారణమైన బెల్టు షాపులను మూసివేయించాలని తీర్మాణం చేశారు. గ్రామస్థుల కథనం మేరకు ... మండల పరిధిలోని ఉత్తరాస్‌పల్లిలో 7 బెల్టు షాపులు ఉండడంతో మద్యం ఎక్కడంటే అక్కడ దొరుకుతుందని, దీంతో మందు బాబులు ఉదయం నుంచే తాగుతున్నారని, పనులకు వెళ్లకుండా, గొడవలకు దిగుతున్నారని గ్రామస్థులు తెలిపారు. భార్యలు పనులకు వెళ్లి తెచ్చిన డబ్బులను భర్తలు తాగుడుకు అలవాటు పడి ఖర్చు చేస్తుండడంతో, ప్రతి రోజు వారి కుటుంబాల్లో గొడవలు జరుగుతున్నాయని, దీంతో తాగుడుకు అలవాటు పడిన కుటుంబాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగుడుకు అలవాటు పడిన మరి కొంత మంది చిన్నతనంలోనే రోగాలబారిన పడి అర్ధాంతరంగా తనువులు చాలిస్తుండడంతో, ఆ కుటుంబాలకు దిక్కు లేకుంగా పోతుందని గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇలా సంసారాలను నాశనం చేస్తున్న మద్యాన్ని పూర్తిగా తమ గ్రామం నుంచి తరమివేయాలని గ్రామానికి చెందిన పెద్దలు, యువత నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో ఉన్న 7 బెల్టు షాపులను మూసివేయాలని శనివారం తీర్మాణం చేశారు.



ఈ నెల 14వ తేదీ వరకు ఉన్న స్టాకును అమ్ముకోవాలని, ఆ తరువాత 15వ తేదీ నుంచి గ్రామంలో మద్యం అమ్మితే 10లక్షల జరిమానతో పాటు 20 చెప్పు దెబ్బల శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం అమ్మడం చూసి పట్టుకున్న వారికి, సమాచారం ఇచ్చిన వారికి 10వేలు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతిగడపకు చేరడమే లక్ష్యం

- బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి
- గుమ్మడవెల్లి,ఆకులమైలారంలో సంపర్క అభియాన్ కార్యక్రమం

కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 09):
కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గపడకు చేరేవిధంగా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటింటికి చేరే విధంగా కృషిచేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు.
బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల బీజేపీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గుమ్మడవెల్లి, ఆకులమై లారంలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరాలన్నదే బీజేపీ లక్ష్యమని, కేంద్రం బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజాసంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. అన్ని గ్రామాలలో పథకాల పై అవగాన కల్పించే విధంగా కృషి చేయాలన్నారు.
కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గౌర ప్రభాకర్, ముచ్చర్ల మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, నాయకులు అచ్చన పాండు, అచ్చన కృష్ణ కుమార్, రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్, మండల కార్యదర్శి రఘునందన్, కోఆపరేటివ్ డైరెక్టర్ గౌర వెంకటేష్, ఏకుల మల్లేష్, అచ్చన సురేష్,మోతిలాల్, డిల్లి అనిల్,తాళ్ల నరేందర్,దేవయ్య, చంటి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆకులమైలారంలో ఇంటింటికి కేంద్ర పథకాలపై అవగాహన

# మాజీ మంత్రి చంద్రశేఖర్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు...



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని ఏసిఆర్ నివాసంలో మాజీ మంత్రి ఏ. చంద్రశేఖర్ కు ఆయన సోదరీమణులు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా తనకు రాఖీ కట్టిన సోదరీమణులకు మాజీ మంత్రి చంద్రశేఖర్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఒకరి వ్యాపారం దిన దినానికి అభివృద్ధి చెందాలి

- కారం దోష హోటల్ ఓపెనింగ్‌కి బిజెపి నేతలు





బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 09):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కారం దోశ హోటల్ ఓపెనింగ్ కి మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ లతోపాటు బిజెపి నేతలు కలిసి ప్రారంభించారు. మీర్ పేట్ కార్పొరేషన్లో కారం దోశ హోటల్ యజమాన్యం మహేందర్ రెడ్డి కుటుంబ సమేతగా ఏర్పాటు చేసిన ఓపెనింగ్ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర బిజెపి నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, అలాగే మీర్ పేట్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి మీర్ పేట్ 1–2 ప్రధాన కార్యదర్శులు ధ్యాసాన్ని తిరుపతి రెడ్డి, ఇంద్రావత్ రవి నాయక్, సిద్దాల శ్రీనివాస్, కార్పొరేటర్లు రవి నాయక్, చవ్వా శ్రవణ్ , తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా కోరుకుంటూ,మహేంద్ర రెడ్డి కి ఆశీర్వదించారు.

# విద్యుత్ ఘాతానికి గురై యువరైతు మృతి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 09):**

విద్యుత్ ఘాతానికి గురై యువరైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బిందెమ్ గడ్డ గ్రామ పంచాయతీలోని చింతలకుంట తండాకు చెందిన నేనావత్ భాస్య నాయక్(44) తన వ్యవసాయ పొలంలో బోరు మోటార్ కు విద్యుత్ సమస్య రావడంతో సంబంధిత ట్రాన్స్ఫార్మర్ దగ్గర సమస్యను సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు సంతానం యువరైతు మృత్తితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన భాస్య నాయక్ (ఫైల్ ఫోటో)

## మోటార్ సైకిల్ పై నుండి పడి వ్యక్తి మృతి



**మూసాపేట మేజర్ న్యూస్:** మూసాపేట మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై పోలీస్ స్టేషన్ ముందు శనివారము మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో వేముల గ్రామానికి చెందిన పొట్టల వెంకటప్ప (65) మృతి చెందినట్లు మూసాపేట పోలీసులు తెలిపారు. వారి వివరాలు ప్రకారం పొట్టల వెంకటప్ప కు చెందిన వ్యవసాయ బోరు మోటారు చెడిపోవడంతో అదే గ్రామానికి చెందిన మెకానిక్ సీతారాములు తో కలిసి బైక్ పై బోరు మోటారును తీసుకుని మహబూబ్నగర్లో రిపేరు చేయించుకుని మోటార్ సైకిల్ పై వెంకటప్ప మోటర్ ను పట్టుకొని వెనుక భాగంలో కూర్చొని వస్తుండగా 44వ జాతీయ రహదారిపై మూసాపేట పోలీస్ స్టేషన్ సమీపంలో అదుపుతప్పి కిందకు జారిపడ్డాడు .మోటార్ సైకిల్ నడుపుతున్న సీతారాములు గమనించకుండా వెళ్లి పోయాడు అంతలోనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వెంకటప్పను పరిశీలించగా తీవ్ర గాయాలతో పడి ఉండడం చూసి వెంటనే అంబులెన్స్ ద్వారా జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు గావిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పెద్దకొత్తపల్లి క్లస్టర్ రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి. ఏఈఓ ముజీబ్

### దరఖాస్తు చేసుకోవడానికి రైతు బీమాకు చివరి తేదీ ఆగస్టు 13



**పెద్దకొత్తపల్లి. మేజర్న్యూస్ :** మండలంలోని పెద్దకొత్తపల్లి క్లస్టర్ పరిధిలోని పెద్దకొత్తపల్లి, జొన్నలగూడ, బాచారం, రెవెన్యూ గ్రామాలలో కొత్తగా భూమి పాసుబుక్ వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ ముజీబ్ తెలిపారు. రైతులు తమ వెంట ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం, భూమి పాసుబుక్ తీసుకురావాలన్నారు. నామినిని మార్చాలనుకునే రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చందూలాల్ కుటుంబానికి ఆరెకటిక సంఘం ఆర్థిక సాయం.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని చంద్రకల్ గ్రామానికి చెందిన చందూలాల్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆరెకటిక సంఘం మండల అధ్యక్షుడు మంగళగిరి సత్యం, సంఘం నాయకులు పూలదండి మైబుస్, లతో కలిసి చంద్రకల్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. మృతుని కుటుంబానికి రూ. 5,000 ఆర్థికసాయం అందించారు. వారి బాధలో భాగస్వాములయ్యారు. కుటుంబ సభ్యులు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక సంఘం నాయకులు దేవల్ తిరుమలాపూర్ మల్లాజీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ఇల్లు కూలి ఇద్దరికీ గాయాలు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలోని వేదనగర్లో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మట్టి ఇల్లు కూలి ఇద్దరికీ గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి గద్వాల పట్టణంలోని వేదానగర్లో మట్టి ఇంటిలో నివాసముంటున్న దోత్రే వినోద్ కుటుంబం రాత్రి నిద్రిస్తుండగా కురిసిన భారీ వర్షానికి పల్లవి ,పావని కి స్వల్ప గాయాలు కాగా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దోత్రే వినోద్ కిరాయి ఇంటిలో నివాసం ఉంటూ కాలం వెళ్ళదీస్తున్నాడు. ప్రభుత్వ ప్రకారం గా ఆర్థిక సాయం అందించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వవలసిందిగా వారు కోరుతున్నారు.

## భారీ వర్షానికి పాతపేటలో ఇల్లు పైకప్పు కూలి, వర్షంలో తలదాచుకునే స్థలం లేక ఇబ్బందులు



**ఊట్కూర్ మేజర్న్యూస్:** మండల కేంద్రంలోని పాతపేట వీధిలో శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఓ పేద కుటుంబం నివసించే ఇంటి పైకప్పు కూలిపోయింది. బెస్త శశికళ, భర్త బెస్త గోవిందు, ఇద్దరు పిల్లలతో కలిసి ఈ ఇంటిలో నివసిస్తున్నారు. మట్టి, మిద్దెతో చేసిన పైకప్పు ఒక్కసారిగా కూలిపోవడంతో ఇంటి సామగ్రి పూర్తిగా దెబ్బతింది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రస్తుతం కుటుంబం వర్షంలో తలదాచుకునే స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతోంది. తక్షణమే ప్రభుత్వం సాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## స్వదేశీ భావనతో ధర్మ రక్షణకు కంకణ బద్ధులం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** రక్షాబంధన్ పర్వం భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేస్తుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలమూరు జిల్లా కార్యవహ్ దర్పల్లి కుర్మయ్య అన్నారు. శనివారం ఉదయం భవాని మందిర్లో జరిగిన రక్షాబంధన్ కార్యక్రమంలో ముఖ్య వక్తగా ఆయన ప్రసంగించారు. సంఘం ప్రారంభమై 100 ఏళ్లు పూర్తి కావడంతో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పలు ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఒకరికొకరు రాఖీలు కట్టి "నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష, మనిద్దరం దేశానికి%–%ధర్మానికి రక్ష" అని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కేశవరావు, నర్సింగప్ప, అశోక్ చౌదరి, పోలప్ప, బన్నేష్, బాలాంజనేయులు, సాయికుమార్, రాజేష్ కృష్ణ, శ్రీకాంత్, గోపాల్, ప్రవీణ్, భాను, మహేష్, నరేష్తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం



**కృష్ణ / మాగనూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు 05 జూన్ 2025 వరకు భూ భారతి పోర్టల్ లో నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ18 నుంచి 59 సంవత్సరాలు వయస్సున రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా కొత్త పాస్ పుస్తకాలు, తహశీల్దార్ డిజిటల్ సంతకం అయినా 14 ఆగస్టు 1966 నుంచి 14 ఆగస్టు 2007 మధ్య కాలంలో జన్మించిన రైతన్నలు రైతు బీమకు అర్హులన్నారు. గతంలో రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల పేర్లల్లో ఏమైనా తప్పులు ఉన్న సరి చేసుకోవచ్చని ఈ నెల 12 వరకు చేర్పులు , మార్పులకు చివరి అవకాశం అన్నారు. రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు రైతు బీమా దరఖాస్తు ఫామ్ ను జత చేసీ రైతులు ఆయా గ్రామాల్లో ఉన్న ఏఈఓ లకు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రైతు బీమా కు ఆగస్టు 13 వరకు చివరి గడువు కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

## కోస్గి ప్రభుత్వ పాలిటెక్నిక్లో అడ్మిషన్లు




**కోస్గి మేజర్న్యూస్:** కోస్గి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు సీట్లు ఖాళీగా ఉన్నాయని కోస్గి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ శనివారం నాడు తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో మెకానికల్, సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా సీట్లలో అడ్మిషన్లు పొందవచ్చని ఆయన తెలిపారు. పదవతరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాలిటెక్నిక్ డిప్లమా ఉత్తీర్ణతతో ఉద్యోగంతో పాటు బీటెక్ తదితర ఉన్నత విద్య సాధించవచ్చని ఆయన తెలిపారు.

## మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగానేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఆత్మకూర్ మండలం ఆరేపల్లి గ్రామంలో మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు 26 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది.నేస్థం ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ యాదవ్ మాట్లాడుతూ ఇలాగే యువకులు అందరూ రక్తదానం గురించి తెలుసుకొని గర్భిణీ స్త్రీలకు తల సేమియా పిల్లలకు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు రక్తం ఎంతో అవసరం ఉంటుంది. ఇలా అత్యవసరంలో ఉపయోగపడే రక్తాన్నిప్రతి ఒక యువకుడు ముందుకు వచ్చి రక్తదానం చేయాలనీ అని తెలుపడం జరిగింది.

## ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం వనపర్తి సీఐ : కృష్ణయ్య

### వాహనదారులు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలి

### హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన ట్రాఫిక్ పోలీసులు



**వనపర్తి క్రైమ్ మేజర్న్యూస్:** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడమే కాదు ఆ నిబంధనలు పాటించే వారిని గౌరవిస్తామని వనపర్తి ట్రాఫిక్ పోలీసులు నిరూపించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వనపర్తి సీఐ కృష్ణయ్య అన్నారు. శనివారం రోజు రక్షాబంధన్ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ, కృష్ణయ్య వనపర్తి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వాహనదారులకు మహిళా కానిస్టేబుళ్లు మరియు ట్రాఫిక్ కానిస్టేబుళ్ళతో రాఖీలను కట్టి పువ్వులను స్వీట్లు పంచుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ కృష్ణయ్య మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చున్నారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సీఐ అన్నారు. హెల్మెట్ ఉపయోగం గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, మహిళ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభి వాగు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలంలోని మొల్గర మరియు ఉల్పర గ్రామాల మధ్య ఉన్న దుందుభి వాగు కాజువే పైన ఉధృతంగా నీరు ప్రవహిస్తుండటం వల్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో అచ్చంపేట నుండి మొల్గర గ్రామం మీదుగా కల్వకుర్తికి ప్రయాణించే ప్రయాణికులు చింతపల్లి మీదుగా వెళ్లాలని ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు. ఎస్సై సూచనల మేరకు స్థానిక యువకులు రాకపోకలను నియంత్రించేందుకు బార్గేట్లు ఏర్పాటు చేశారు.

## ముఖ్యమంత్రికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ పవిత్రమైన రాఖీ రోజున సోదరి తన ప్రేమతో రాఖీ కట్టడం మనసుకు అపారమైన ఆనందాన్ని ఇస్తుందని,వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను,మన రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ జీవితం సంతోషాలతో నిండిపోవాలని, వారు ఆర్థికంగా మరింత బలపడాలని మనసారా ప్రార్థిస్తూ%ొ%అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహణ




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం గిరిజన బాలుర వసతి గృహం, ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.జనార్ధన్ తెలిపారు. జిల్లాకు చెందిన అన్ని ఆదివాసీ నాయకులు, మేధావులు, యువతి యువకులు , ఉద్యోగులు, రాజకీయ నాయకులు కార్యక్రమంలో పాల్గొని ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమములో ఎటిడిఓ ఆర్. చిన్యా నాయక్, హెచ్ డబ్ల్యు ఓ లు, సభియా సుల్తానా, గణేశ్వర్, గోపాల్, అర్చన, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



**మహబూబ్ నగర్. మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బ్రహ్మకుమారిస్ ఈశ్వరయ్య విద్యాలయ భవన్ లో రాఖీ పౌర్ణమి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి బ్రహ్మకుమారి ప్రతినిధులు రాఖీలు కట్టారు, ఈ సందర్భంగా అన్న చెల్లెల , అక్కదమ్ముళ్ళ యొక్క ఆప్యాయత, అనురాగాలకి చిహ్నమైన రాఖీ పండుగ ను పురస్కరించుకుని మహిళ సోదరీమణులకు ఎమ్మెల్యే జియంఆర్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారీ వర్షానికి ప్రమాదవశాత్తుగా చెరువు కట్ట

### - మంత్రి ఆదేశాల మేరకు స్పందించిన అధికారులు





**నర్వ మేజర్ న్యూస్ :** నర్వ మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన అతి భారీ వర్షాలకు సిపూర్ గ్రామానికి చెందిన ఊర చెరువు కట్ట నిండుకుండలా మారింది. ఇంకా భారీ వర్షం వస్తే ఎటు వెళ్లలేని పరిస్థితి, జలదిగ్బంధంలో చీపురు గ్రామం ఉంటుందని గ్రామ ప్రజల ఆవేదన. వివిధ గ్రామాల నుండి వచ్చే వరద నీరు పొలాలలో ఉన్నటువంటి నీరు తోడై అధిక వరద నీరు చేరడంతో గతంలో తెగిపోయిన ఈ చెరువు కట్ట మళ్లీ తిరుగుతుందని భయంతో సిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజలు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ దృష్టికి గ్రామస్తులు తెలుపగా ఆయన మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకు వెళ్లడంతో మంత్రి తక్షణమే ఇరిగేషన్ జిల్లా అధికారులైన డి ఈ నయిముద్దీన్, ఏ ఈ సయ్యద్దు స్థానిక తాసిల్దార్ మల్లారెడ్డి లను తక్షణమే శ్రీపురం గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న సమస్యను తెలుసుకొని పరిష్కరించమని పంపించడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చిన అధికారులు వరద ఉత్పత్తి అనేది ఎక్కడ నుండి ఆ చెరువుకి చేరుతుందని పరిశీలించి చెరువు కట్టను మొత్తం మరమ్మతులు చేయవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు వస్తున్న వరద నీరు అలుగులో ప్రవహించే అవకాశం లేనందున దానికి సమాంతరంగా గతంలో ఉన్న కాలువలో మట్టి ఇతర చెట్లను తొలగించి ఆ చెరువులో చేరుతున్నటువంటి వరద నీరును ఆ కాలువల ద్వారా పంపించేందుకు జెసిబి ని ఏర్పాటు చేసి పనులు ప్రారంభించారు. దీనితో అక్కడున్నటువంటి రైతులు ముందర ఉండి పనులు చేయించుకున్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి ఈ మాట్లాడుతూ వారి వర్షాల కారణంగా చెరువు కట్టకు భారీ వరద వస్తునందున నీరు బయటకు వెళ్లే దారి లేక కట్టా ప్రమాదవశాత్తులో ఉన్నది అని అన్నారు. చెరువు కట్టను గ్రహించి మరమత్తు పనులు చేపట్టడానికి ఎస్టిమేషన్ వేసి ఇచ్చామని తెలిపారు. సోమవారానికల్లా ఎస్టిమేషన్ మంత్రి డాక్టర్ వాటికి శ్రీహరి స్పెషల్ డెవలప్మెంట్ కింద మంత్రి మాకు పర్మిషన్ ఇస్తే తక్షణమే పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మరియు ఉపాధ్యక్షులు శరణప్ప మాట్లాడుతూ కురిసిన భారీ వర్షానికి రాయికోడు, జగన్ పల్లి నుండి వచ్చిన భారీ వరద వల్ల సిపూర్ గ్రామ చెరువు ప్రమాదానికి గురైందని అన్నారు. మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే మంత్రి అధికారులను సమాచారం ఇచ్చి వెంటనే గ్రామానికి పంపించడం జరిగింది అని తెలిపారు. చెరువు కట్టను అధికారులు మండల నాయకులు మరియు గ్రామ నాయకులు అధికారులు గ్రామ పెద్దలు ప్రజలు గ్రహించి అందరి సమక్షంలో చెరువు కట్టకు సంబంధించిన ఎస్టిమేషన్ వేయించి తీసుకోవడం జరిగింది అని అన్నారు. అధికారులు ఇచ్చిన ఎస్టిమేషన్‌ని మంత్రికి సమర్పించి సోమవారానికల్లా శాంక్షన్ తీసుకొని తప్పకుండా గ్రామ చెరువు కట్టను రిపేరింగ్ పనులు చేయించి విధంగా కృషి చేస్తానని మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు. ఈ విధంగా పనులను తక్షణమే చేయించడానికి ఆదేశించిన మంత్రి వాటికి రైతులు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నర్వ మండల నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో నర్వ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, మండల కిసాన్ సిల్ ప్రధాన కార్యదర్శి ఎం నరేష్, నాగిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ చంద్రశేఖర్, శ్రీపూర్ గ్రామ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, నడిపి కురుమూర్తి గౌడ్, ఉమర్కన్, రాములు గౌడ్, రాజా సాబ్, మాసిరెడ్డి, రాజశేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మన్యపు రెడ్డి, బాల్ రెడ్డి, ఆంజనేయులు, గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై గుంత, ప్రజలకు ఇబ్బందులు

### - మ్యొద్దంపూర్ చౌరస్తాలో ప్రమాదకర పరిస్థితి, మరమ్మతులు ఎప్పుడు?



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని ఊట్కూర్ నుండి మ్యొద్దంపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో పెద్ద గుంత ఏర్పడి, వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం తెల్లవారుజాము కురిసిన భారీ వర్షంతో మ్యొద్దంపూర్ చౌరస్తా ఆదిత్య మెడికల్ ముందు గుంత మరింత పెద్దదైంది. వర్షపు నీరు గుంతలో నిల్వ ఉండడంతో రాత్రివేళల్లో ఇది కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ, ఇంకా మరమ్మతులు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని, గుంతను వెంటనే పూడ్చాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## వనపర్తిలో ఎస్‌బిఐ జనరల్ హెల్త్ ఇన్స్యూరెన్స్ బ్రాంచ్ ప్రారంభం




**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** శనివారం వనపర్తి పట్టణంలో ఎస్‌బిఐ జనరల్ హెల్త్ ఇన్స్యూరెన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభమైంది. కార్యక్రమాని ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాస్ శెట్టి, అర్‌హెచ్ మణి రాజ్ మరియు రంగరాజన్ వర్చువల్‌గా ప్రారంభించారు వివేకానంద చౌరస్తా, బాలాజీ రమేష్ స్వీట్ బండార్ పై బ్రాంచ్ ను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బిడిఎ మరియు బిడిఎంఎం మండ్ల కుమార్, మహేందర్ గౌడ్, వినీత్ యాదవ్, నరేష్ తదితరులు వీరయ్య గుప్తా,వేణు గోపాల్, వెంకటస్వామి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బాదం వెంకటేష్, ఖాతాదారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,
నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757